SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

బుధవారం, 01 నవంబర్ 2023



## కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీకి కేటాయించాలి

శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీకి కేటాయించాలని మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం లీగల్ సెల్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నాగేంద్ర, నికిత మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం సీటు గురించి బిజెపి నాయకులు మరియు జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడారని నియోజకవర్గంలో జనసేన పార్టీకి క్యాడర్ లేదని ఓటర్ లేదని అనడం సబబు కాదని, కార్పొరేటర్ ఎలక్షన్ లో మా అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారని నామినేషన్ వేసిన వారందరూ విత్ డ్రా అయ్యి బిజెపికి మద్దతు ఇచ్చామని అన్నారు. నియోజకవర్గ కో–ఆర్డినేటర్లు మాట్లాడుతూ జనసైనికులు ప్రతి ఇంటింటా ఉన్నారని మా ఓటు ప్రతి ఒక్క కుటుంబంలో ఉందని ఇలాంటి మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడొద్దని తెలియజేశారు మా అధిష్టానం నిర్ణయిస్తే జనసేన పార్టీ లేక బిజెపి పార్టీకి కేటాయించినా నిస్వార్థంగా మేము పొత్తు ధర్మం పాటిస్తామని అదేవిధంగా బిజెపి నాయకులు కూడా పాటించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం నాయకులు కొల్లా శంకర్, వెంకటేశ్వరరావు, వేముల మహేశ్వరరావు, పసుపులేటి ప్రసాద్, సలాది శంకర్, కలిగినీడి ప్రసాద్, పండుగ సూర్య ముదిరాజ్, భరత్ గౌడ్, రఘు, సుబ్బు, సత్య సాయి, అంజి, రాము, రతన్, నికిత్, కిరణ్ మరియు వీర మహిళ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓర్సు రాజేందర్ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: తెలంగాణ, నర్సంపేట, మంగళవారం జనసేన పార్టీ నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజేందర్ జన్మదిన సందర్భంగా నర్సంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వంగ మధు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ హాజరై, రాజేందర్ జనసేన పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడుతూ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు వంగ మధు, ఉపాధ్యక్షులు కుండే రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొబ్బ పృథ్వీరాజ్, ఎలబోయిన డేవిడ్, కార్యదర్శులు రొడ్డ శ్రీకాంత్, పోశాల కార్తీక్, కొమ్ము రంజిత్, గద్దల కిరణ్, ఎలుక రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ ఆఫీసరును ప్రశ్నించిన జనసేన



శతఘ్ని న్యూస్: తెలంగాణ, శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఆఫీసు యొక్క ఫ్లెక్సీలు, పార్టీ ఆఫీసుకి అంటించబడిన స్టిక్కర్లు రెండవసారి తొలగించడం జరిగింది. ఎన్నికలలలో పని చేస్తున్న వాళ్లకి కనీస నియమనిబంధనలు తెలియకుండా ఎలా పనిచేస్తారు అని జనసేన ప్రశ్నించడం జరిగింది. గతంలో అక్టోబర్ 13న పార్టీ ఆఫీస్ పై జరిగిన దాడికి జనసేన వివరణ కోరగా రిటర్నింగ్ ఆఫీసర్ సమాధానం లేక తెల్ల మొహం వేయడం జరిగింది. ఒక పార్టీ కార్యాలయంలో పురావృతం అవుతున్న దాడులను ఖండించి అధికారుల నిర్లక్ష్యాన్ని సాక్ష్యాధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీస్ ఎదుట ఉంచడం జరగడంతో రిటర్నింగ్ ఆఫీసర్ జనసేనకు క్షమాపణలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.









SRI TV శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 01 నవంబర్ 2023
తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం




